నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 11 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 11, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 12
PAGES

# ఆలేరులో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

బీఆర్ఎస్‌లో చేరిన ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు చామల ఉదయ్ చందర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

- పెద్దఎత్తున గులాబీ కండువాలు కప్పుకొన్న యువకులు
- ఆహ్వానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మూడోసారి గొంగిడి సునీత గెలుపు ఖాయమని వెల్లడి

8

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ విద్యార్థి, యువజన విభాగం నాయకులు మంగళవారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో టీపీసీసీ మాజీ సభ్యుడు, ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా అధ్యక్షుడు చామల ఉదయ్‌చందర్‌రెడ్డితోపాటు పెద్ద ఎత్తున యువకులు గులాబీ కండువా కప్పుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, మోసపూరిత వాగ్దానాలకు విసుగు చెంది బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. మంత్రి కేటీఆర్ వెంట మంత్రి జగదీశ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఉన్నారు. ఆలేరులో గులాబీ జెండా ఎగురబోతున్నదని, మూడో సారి గొంగిడి సునీత గెలుస్తారని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

*– యాదగిరిగుట్ట, అక్టోబర్10*

# భువన వైభవం.. సేవా సౌరభం

**కొత్త జిల్లా ఏర్పాటుతో మారిన రూపురేఖలు**

- సమైక్య పాలనలో ఎన్నో వ్యధలు, వ్యయప్రయాసలు
- స్వరాష్ట్రంలో చేరువైన పాలన
- ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం

మధ్య పేజీల్లో..



భువనగిరి సమీకృత కలెక్టరేట్

- ఆధునిక హంగులతో నూతన కలెక్టరేట్ నిర్మాణం
- అందుబాటులోకి పోలీస్ కమిషనరేట్ సేవలు
- కొత్తగా ఒక రెవెన్యూ డివిజన్, రెండు మండలాల ఏర్పాటు
- పలు తండాలు గ్రామ పంచాయతీలుగా మార్పు
- సంతోషం వ్యక్తం చేస్తున్న అన్ని వర్గాల ప్రజలు
- జిల్లాల పునర్విభజనకు నేటితో ఎనిమిదేండ్లు

ప్రజలకు పాలన చేరువ చేసి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాల పునర్విభజన చేపట్టారు. 2016 అక్టోబర్ 11న ఉమ్మడి నల్లగొండ నుంచి సూర్యాపేట, యాదాద్రి భువనగిరి కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. కొత్త జిల్లాలకు నేటితో ఎనిమిదేండ్లు కాగా ఎన్నో అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువయ్యాయి. అత్యాధునిక హంగులతో సమీకృత కొత్త కలెక్టరేట్ నిర్మాణమైంది. నాడు జిల్లా కేంద్రానికి 100 నుంచి 150 కిలోమీటర్లు ప్రయాణించిన పలు మండలాల ప్రజలకు నేడు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరం తగ్గింది. దూరభారంతోపాటు వ్యయప్రయాసలు తప్పాయి. మారుమూల గ్రామాలకు సైతం ఉన్నతాధికారులు వచ్చి జనం సమస్యలు పరిష్కరిస్తున్నారు. అంతేగాక జిల్లాలో కొత్తగా చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌గా, అడ్డగూడూరు, మోటకొండూరు మండలాలుగా మారాయి. 87 గ్రామ పంచాయతీలు నూతనంగా అందుబాటులోకి వచ్చాయి. మండలాలు 15నుంచి 17కు, గ్రామ పంచాయతీలు 334 నుంచి 421కు చేరాయి. గతంలో డీఎస్పీ ఆఫీసు ఒక్కటే ఉండగా ఇప్పుడు భువనగిరితోపాటు యాదగిరిగుట్ట, చౌటుప్పల్‌లో ఏసీపీ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో ట్రాఫిక్ కోసం ప్రత్యేక విభాగం కొనసాగుతున్నది. సకల సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ)*

## ₹81.01 లక్షల పట్టివేత

- ఉమ్మడి జిల్లాలో స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో తనిఖీలు
- సరైన ఆధారాలు చూపకపోవడంతో సీజ్

IVలో..



పంతంగి టోల్‌గేట్ వద్ద పోలీసుల తనిఖీలు

## సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు

- ఈ నెల 16న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆశీర్వాద సభ
- సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..



భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి

- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- సి -విజిల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి

3లో..